# ఘనంగా ఓజోన్ దినోత్సవం

పాలకొల్లు సెంట్రల్: సమస్త మానవాళికి ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాల నుంచి ఓజోన్ పొర కంటికి రెప్పలా కాపలా కాస్తుందని ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో ఓజోన్ పొర యొక్క ఉపయోగాలను తెలిపే విధంగా విద్యార్థులు గీసిన చిత్రాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓజోన్ పొరపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెల్లా పెద్దిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఓజోన్ పొర చిత్రాలతో విద్యార్థులు

**ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో**

పాలకొల్లు సెంట్రల్: రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, మైక్రో ఓవెన్‌ల వాడకాన్ని తగ్గించడం వల్ల క్లోరోఫ్లోరో కార్బన్స్ వాయువు శాతాన్ని తగ్గించుకోవచ్చని తద్వారా ఓజోన్ పొరను కాపాడుకోవచ్చని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. గిరి తెలిపారు. గురువారం స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర పరిరక్షణా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.సుధాకరరావు, యామిని, ఎస్.రామకృష్ణ, పి.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి పశ్చిమగోదావరి
Fri, 17 September 2021
https://epaper.sakshi.com/c/63163253